జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, ఫిబ్రవరి 3 , 2026


### శిక్షణను సద్వినియోగం చేసుకొని

# సేవలు అందించాలి

## -నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే ప్రభుత్వ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, పాలనలో సామర్థ్యం పెంపొందించడంలో క్షేత్రస్థాయి పరిశీలన ఆధారిత శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ (ఎంహెచ్‌ఆర్డీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, స్టడీ టూర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా ఎంపికైన గ్రూప్--× అధికారుల కోసం ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాపాలనలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ విధానాల అమలుపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మరింత

- మిగతా 2లో..

### ప్రకృతి వైజ్ఞానిక యాత్రకు మహబూబ్‌నగర్‌లో

# విశేష స్పందన

- ప్రకృతిని రక్షిద్దాం - వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం
- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : మీనాక్షి నటరాజన్ పిలుపు




# కాంగ్రెస్ టికెట్లపై కలకలం?

- జిల్లా కార్యాలయంలో ఆందోళనలు, నినాదాలతో ఉద్రిక్తత
- 30వ డివిజన్ టికెట్ నిరాకరణపై షేక్ ఉమర్ వర్గం ఆగ్రహం
- స్వతంత్రంగా బరిలోకి దింపుతామని హెచ్చరిక

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో మున్సిపల్ ఎన్నికల టికెట్ల కేటాయింపుపై తీవ్ర వివాదం రగిలింది. 30వ డివిజన్ మాజీ కౌన్సిలర్ షేక్ ఉమర్‌కు టికెట్ ఇవ్వకపోవడంపై ఆయన అనుచరులు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకుని నిరసన చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎంఎస్‌ఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యాలయం

- మిగతా 2లో..




### దేవరకద్రలో క్రిటికల్ పోలింగ్

# కేంద్రాల పరిశీలన

- ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు



# శిక్షణను సద్వినియోగం చేసుకొని సేవలు అందించాలి





సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.
నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి సౌందర్య ప్రదేశాలు, వన్యప్రాణులు, వివిధ రకాల పక్షులు, జంతువులతో పాటు అక్కడ నివసిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, నైపుణ్యాలు, సామాజిక--ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని శిక్షణ పొందుతున్న అధికారులకు కలెక్టర్ సూచించారు.స్టడీ టూర్‌లో భాగంగా తొలి రోజు నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం, అక్కమహాదేవి ఆలయాలను సందర్శించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సందర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.నల్లమల అందాలను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ప్రకృతి అనుభూతిని పొందాలని, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన అమ్రాబాద్ నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని దట్టమైన అడవులను సందర్శించి అధ్యయనం చేయాలని కలెక్టర్ కోరారు. నల్లమల అటవీ ప్రాంతం జలపాతాలు, గుహలు, దట్టమైన వృక్షజాలం, సమృద్ధమైన జంతుజాలంతో ప్రకృతి అందాలకు నిలయంగా ఉందని తెలిపారు.
చరిత్రను ప్రతిబింబించే శాసనాలు, ప్రకృతి సౌందర్యాన్ని పరిచయం చేసే వాగులు--వంకలు, కృష్ణా తీరం వెంబడి ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు, దట్టమైన అడవుల్లో వన్యప్రాణుల సందళ్లు కలసి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని, ఈ అధ్యయన పర్యటన ద్వారా అనేక అనుభూతులను అందిపుచ్చుకొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డా. డి. తిరువెంగళ చారి, కోర్స్ కోఆర్డినేటర్,కంబైన్డ్ ఫౌండేషన్ కోర్స్ , గ్రూప్ -× సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్--×) తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టికెట్లపై కలకలం?



ముందు ఆందోళనకు దిగిన ఉమర్ వర్గం, 30వ డివిజన్ టికెట్‌ను గిరి గౌడ్ సతీమణి లక్ష్మీదేవికి కేటాయించడం వెనుక లోపాయ కారి ప్రభావం, వర్గ రాజకీయాలే కారణమని ఆరోపించింది. పార్టీ కోసం సంవత్సరాలుగా శ్రమించిన నాయకులను పక్కనబెట్టి వ్యక్తిగత సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో కీలక నేత సురేందర్ రెడ్డి అనుచరుడిగా గుర్తింపు పొందిన షేక్ ఉమర్‌కు టికెట్ నిరాకరించడం అన్యాయమని, ఈ నిర్ణయం పార్టీకి నష్టం చేకూర్చుతుందని హెచ్చరించారు. టికెట్ల కేటాయింపులో పారదర్శకత లేకుండా డబ్బులు తీసుకుని అమ్మకాలు జరుగుతున్నాయంటూ తీవ్రమైన ఆరోపణలు చేశారు.
పార్టీ టికెట్ ఇవ్వకపోతే షేక్ ఉమర్‌ను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దింపి గెలిపిస్తామని, 11వ డివిజన్‌లో సురేందర్ రెడ్డిని ఓడిస్తామని శపథం చేశారు. ఈ విషయంపై పార్టీ హైకమాండ్ తక్షణ విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ఆందోళనలో భాగంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లాహ్ కొత్వాల్‌ను కలిసి తమ అభ్యంతరాలను వివరించారు. పరిస్థితిని పార్టీ పెద్దలు, స్థానిక నాయకులు చల్లార్చేందుకు ప్రయత్నించినప్పటికీ స్పష్టమైన హామీ లభించకపోవడంతో అసంతృప్తి కొనసాగింది. ఈ ఘటనతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టికెట్ల పంచాయతీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# ప్రకృతి వైజ్ఞానిక యాత్రకు మహబూబ్‌నగర్‌లో విశేష స్పందన

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** ప్రకృతి పరిరక్షణ, వైజ్ఞానిక దృక్పథం పెంపొందింపు, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యాలతో నిర్వహిస్తున్న ప్రకృతి వైజ్ఞానిక యాత్రకు మహబూబ్‌నగర్‌లో విశేష స్పందన లభించింది. జేపీఎన్‌సీఈ కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణతో పాటు శాస్త్రీయ ఆలోచన విధానం సమాజ అభివృద్ధికి కీలకమని, యువత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు.
డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రకృతి వైజ్ఞానిక యాత్ర సమాజంలో చైతన్యాన్ని పెంపొందించే ఉద్యమంగా మారిందన్నారు. యువతలో విజ్ఞాన దృక్పథం పెరగడం ద్వారా మూఢనమ్మకాలు తొలగిపోతాయని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజా ప్రయోజనాలకే కట్టుబడి ఉంటుందని తెలిపారు.
టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి కూడా యాత్ర లక్ష్యాలను వివరించారు. ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని రమేష్ సారథ్యంలో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ యాత్రలో భాగంగా జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ రవి కుమార్ ఆహ్వానం మేరకు బృందం మహబూబ్‌నగర్‌కు చేరుకుంది. ముఖ్య అతిథిగా హాజరైన మీనాక్షి నటరాజన్ ను కాలేజీ తరపున ఘనంగా ఆహ్వానించి ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలి వినతి పత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో గద్దర్ కూతురు వెన్నెల, టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్, జహీర్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దేవరకద్రలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో దేవరకద్ర మున్సిపాలిటీలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి ఐఏఎస్ సోమవారం సందర్శించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.
దేవరకద్ర పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బలుసుపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సిబ్బంది నియామకం, ఓటర్ల సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు.
పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అన్ని వసతులు కల్పించాలని, తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, క్యూ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అలాగే భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పోలీసులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.
ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని కాత్యాయని దేవి స్పష్టం చేశారు.

# మునిసిపల్ ఎన్నికలలో కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా.

## బిఆర్ఎస్ పార్టీ బిఫామ్.లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కంటతడి పెట్టిన కౌన్సిలర్ అభ్యర్థులు





**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

పట్టణ పరిధిలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ నుండి బీఫామ్.లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మాట్లాడుతూ.మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో ముందు ఉంచమని వివరించారు.మనం చేసిన అభివృద్ధి వారి కండ్ల ముందే ఉంది, మనం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ నిలబెట్టిన 19 మంది కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు వార్డులలో ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కష్టపడాలి అనంతరం భారతదేశానికి సరిహద్దు కాపలా కాసే ఆర్మీ జవాన్ సైనికుడి లాగా పని చేయాలని కార్యకర్తలకు నాయకుడు సూచించారు. ప్రతి వార్డులలో అందరినీ కలుపుకొని మనసు భేదాలు లేకుండా సమానత్వంగానాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగర వెయ్యాలని మాజీ ఎమ్మెల్యే వివరించారు. అనంతరం బి ఫాం ఇస్తున్న తరుణంలో కౌన్సిలర్ అభ్యర్థుల కళ్ళల్లో కన్నీళ్లు కంటతడి పెట్టారు, వారిని వారి నాయకుడి గట్టిగా కౌగిలించుకొని ధైర్యసహసాలు చెప్పి బి ఫామ్ లను అందించారు. అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ ఎవరిని ఎప్పుడు ఎక్కడ మోసం చేయలేదని మాట్లాడారు, భారత రాష్ట్ర సమితి పార్టీ సంక్షేమ పథకాలే మిమ్ములను గెలిపిస్తాయని కౌన్సిలర్లకు వివరించారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# ప్రతిభా పాటవ పరీక్షలో ధన్వాడ విద్యార్థుల ప్రతిభ



**ధన్వాడ ఫిబ్రవరి 2(ప్రజా జ్యోతి)**

తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో ఈ రోజు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారుఈ పరీక్షలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని జె కార్తీక్ సాధించారు ఈ సందర్భంగా ఆయనకు రూ 2,500 నగదు బహుమతిని జిల్లా డీఈవో గోవిందరాజులు గారి చేతుల మీదుగా అందజేశారుఅలాగే ధన్వాడ మండల స్థాయి పరీక్షల్లో ఆంగ్ల మాధ్యమంలో చేతన్ మొదటి బహుమతి తెలుగు మాధ్యమంలో జె రాజేందర్ ద్వితీయ బహుమతి సాధించారుఈ పరీక్షల నిర్వహణలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రదీప్ కుమార్ గారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జిల్లా మండల స్థాయిల్లో బహుమతులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రాష్ట్ర స్థాయి ప్రతిభా పాటవ పరీక్షల్లో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# శ్రీ మడివాళ మాచయ్య గొప్ప యోగి



**మల్దకల్ ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి డివిజన్):**

రజకుల ఆరాధ్య దైవం మడివాళ మాచయ్య గొప్ప యోగి అని,రజకుల వృత్తిదారుల నీతి నిజాయితీ సేవ గొప్పదని చెప్పుకోవచ్చునీ మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అన్నారు.మడివాళ మాచయ్య స్వామి జయంతి సందర్భంగా మండల కేంద్రం లో స్థానిక శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం వెనుకగల మడివాల మాచయ్య స్వామి దేవాలయంలో రజకులు జయంతి మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యవర్గ సభ్యులు మడివాళ మాచయ్య స్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లు గా రజకులు కుల వృత్తిని నమ్ముకొని ప్రజలకు ఎంతో సేవలు బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం చేస్తున్నారు.బట్టలు ఉతకడానికి ధోబి ఘాట్లు,లాండ్రీ షాపులకు,స్థలాలు లేక ఉచిత విద్యుత్ లేక గ్రామ రజకులు చాలా ఇబ్బందికి గురౌతున్నారనీ,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం గుర్తించి రజకుల ను సమస్య లను పరిష్కరించాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్,రజక సంఘం నాయకులు,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# "రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



### -ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు

**చిన్నంబావి, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరైన సీసీ రోడ్లకు గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ--లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పురేందర్ నాయుడు, కె. విష్ణు, మాజీ చైర్మన్ బి. నరసింహారెడ్డి, హనుమంతు రావు, మాజీ సర్పంచ్ కల్వకోల్ హుస్సేనయ్య, ఎస్. బీముడు, పి. రాజ్ కుమార్, మోహన్ యాదవ్, కే. గోపాల్, కే. శివ, బాలస్వామి, రాముడు, కే. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి అభ్యర్థి

### - కౌన్సిలర్ గా ఒక్క మారు అవకాశం కల్పించండి

### -బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి దొడ్ల రాధా రాజా వర్ధన్ రెడ్డి




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో బిజెపి అభ్యర్థి దొడ్ల రాజా వర్ధన్ రెడ్డి,బిజెపి శ్రేణులతో కలిసి సోమవారం జోరుగా ప్రచారం నిర్వహించారు.తమకు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా ఒకమారు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కాలనీ ప్రజలకు ప్రచారంలో భాగంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి దొడ్ల రాధా రాజా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులు కమలం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని కోరారు. అదేవిధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని రాధారెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీవాసులకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, సంక్షేమ ఫలాలు అర్హులైన పేద ప్రజలకు అందజేస్తామన్నారు. కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి కాలనీచెందాలంటే అది బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమైతుందని దొడ్ల రాధా రాజా వర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు ఉన్నారు



# అనారోగ్య బాధితునికి రూ.4 లక్షల ఎల్ఓసీ

### -మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందన

**చిన్నంబావి, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామానికి చెందిన మూగి కృష్ణయ్య, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరం కావడంతో గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు ఈ విషయాన్ని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మంత్రి బాధితుని చికిత్స కోసం రూ.4 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంత్రి, సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ వైస్ చైర్మన్ అందించిన సహాయానికి బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.1168/CMRF-LOC/2026, Dated:31-01-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI KRISHNA RAO JUPALLY , Hon'ble MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY, dt.:29-01-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Mugi Krishnaiah, S/O M. Chinna Narasimha, R/o. 1-187, Peddamarur (V), Chinnambavi (M), Wanaparthy Dist., WANAPARTHY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.4,00,000/-(Rupees Four Lakh Only) to undergo ptca lad / rca under oct under IVL.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI KRISHNA RAO JUPALLY ,
Hon'ble MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY

Copy to:
Mugi Krishnaiah,
S/O M. Chinna Narasimha,
R/o. 1-187, Peddamarur (V), Chinnambavi (M),
Wanaparthy Dist., WANAPARTHY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### బిజెపి పార్టీ బిఫామ్.లు అందజేసిన
### నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లెని. సుధాకర్ రావు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

పట్టణ పరిధిలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులకు భారతీయ జనతా పార్టీ పార్టీ నుండి బీఫామ్.లు అందజేసిన నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లేని. సుధాకర్ రావు మాట్లాడుతూ.కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు ఒక్క అవకాశం భారతీయ జనతా పార్టీకి ఇవ్వండి మునిసిపాలిటీ అభివృద్ధిని పదంలో మీ ముందు ఉంచుతా. కొల్లాపూర్ కు పరిశ్రమలను భారతీయ జనతా పార్టీ తరపున నుండి కొల్లాపూర్ కు తీసుకోవచ్చు నీది భారతీయ జనతా పార్టీ అని ప్రజలకు వివరించండి. అనంతరం కౌన్సిలర్లు బీఫాములను ఎంపీడీవో కార్యాలయంలో ఎలక్షన్ అధికారులకు సమర్పించుకున్న 19 వార్డు ల లో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త 19 వార్డులో నిలబడిన అభ్యర్థుల



గెలుపు కొరకు పనిచేయాలి అని వివరించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి అమ్మవారి జ్యోతులను ఎత్తుకున్న సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ

**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**



పెంట్లవెల్లి మండలం గ్రామంలో చాముండేశ్వరి అమ్మవారి జ్యోతులను ఎత్తుకున్న గ్రామ సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ. వెంకటేశ్వర స్వామి కళ్యాణం బ్రహ్మోత్సవాలు తేరు ముగిసిన తరుణం మరుసటి రోజున చాముండేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి జ్యోతులను గ్రామ సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ నెత్తి మీద అమ్మవారి పటాలతో అలంకరించి ఉన్న జ్యోతి లింగాలను పెట్టుకొని స్వామివారికి కొలువు దగ్గరకు బయలుదేరిన సర్పంచ్. అనంతరం పెంట్లవెల్లి గ్రామ ప్రజలను పాడిపంటలతో పిల్లాపాపలతో చల్లగా దీవించమ్మ అని అమ్మవారిని మొక్కుకున్న గ్రామ సర్పంచ్ మరిపాకల చిట్టెమ్మ సురేందర్ గౌడ్.చాముండేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవం భాగంగా అమ్మవారి జ్యోతులను దర్శించుకుని అమ్మవారి దీవెనలు ఆశీర్వాదాలు చల్లని చూపు గ్రామ ప్రజలపై ఉండాలని వేడుకుంటున్న సర్పంచ్. అనంతరం సర్పంచ్ తోపాటు వార్డుల సభ్యులు కూడా చాముండేశ్వరి జ్యోతి లింగాలను ఎత్తుకొని వెంకటేశ్వర స్వామి కొలువుకు బయలుదేరిన దృశ్యం.

# పేదవాడి ఇంటి కళను కూడా సహించలేరా?

### -తహశీల్దార్‌ను ఆశ్రయించిన గ్రామస్తులు

**చిన్నంబావి జనం ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఘటన ప్రజాస్వామ్యంపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ఇటుకల మహేష్ తన నూతన ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్మెంట్ భర్తీ కోసం మొరం మట్టిని తెచ్చుకునే ప్రయత్నం చేయగా, రాజకీయ కక్షలతో అడ్డుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మండల తహసీల్దార్‌ను ఆశ్రయించి మొరం మట్టి అడ్డంకులపై ఫిర్యాదు చేశారు. మహేష్ తన ట్రాక్టర్ సహాయంతో మొరం మట్టి కొట్టుకుంటున్న సమయంలో జేసీబీ పనిని నిలిపివేయించి, ట్రాక్టర్లను కూడా అడ్డుకున్నారని బాధితుడు వాపోయాడు. 'మా అనుమతి లేకుండా గ్రామంలో ఏ పనీ జరగకూడదు' అంటూ అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ విషయమై మండల తహసీల్దార్‌ను కలిసి అనుమతి కోరగా, గ్రామంలో ఇతరులు మొరం మట్టి కొట్టుకుంటే తానూ కొట్టుకోవచ్చని స్పష్టంగా చెప్పినప్పటికీ, స్థానిక రాజకీయ నాయకులు మాత్రం 'మా అనుమతి లేకుండా ఎలా చేస్తారో చూస్తాం' అంటూ జేసీబీ, ట్రాక్టర్ డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇక ఈ వ్యవహారంపై స్థానిక ఎస్సై పాత్రపైనా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీస్ శాఖ మౌనంగా ఉండి అధికార నాయకులకు మొగ్గ



చూపుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదేనా 'ప్రజా ప్రభుత్వం' అన్న ఆగ్రహం గ్రామంలో వ్యక్తమవుతోంది.చిన్నంబావి మండలంలోని ఇతర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మొరం మట్టిని ఎలాంటి అడ్డంకులు లేకుండా తరలిస్తున్నా, లక్ష్మిపల్లిలో మాత్రం రాజకీయ కక్షలతో నిరోధాలు సృష్టిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న విషయాలను కూడా రాజకీయం చేసి కేసుల పేరుతో వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.కాలం ఎప్పటికీ ఒకేలా ఉండదన్న సత్యాన్ని నాయకులు ఎందుకు గ్రహించలేకపోతున్నారు? పేదవాడి ఇంటి కళను కూడా రాజకీయాలకు బలి చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థమేంటన్న సందేహాలు మరింత బలపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల్ కుడికిళ్ల గ్రామంలోని శ్రీరాములవారి ఆలయం సంబంధ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కుడికిల్ల సర్పంచ్ రఘుపతి రావు. ఇక్కడి ప్రాంత ప్రజలను ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖంగా ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నా సర్పంచ్. అనంతరం కమిటీ సభ్యులు సర్పంచుకు శాలువాతో ఘనంగా సన్మానించారు.కళ్యాణ మహోత్సవంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ ప్రజలు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం

### -నోరు నుండి మాట్లాడలేని స్థితిలో బిజెపి మంత్రులు ఎంపీలు
### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్

**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిన ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన కనీస ప్రాధాన్యత కూడా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ ఇవ్వకపోయినా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములైన బిజెపి మంత్రులు ఎంపీలు నోరు ఉండి మాట్లాడలేని స్థితికి చేరారని సిపిఐ నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ విమర్శించారు నేడిక్కడ వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నా అనేక ప్రాజెక్టుల ఊసే లేదు ఈ బడ్జెట్ లో అన్నారు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా కొత్త సీసాలో పాత సార్ అనే పోసి బడ్జెట్ పద్దు నీ ముందుకు నడిపారు అని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్రానికి అతి ముఖ్యమైనటువంటి స్టీల్ ఫ్యాక్టరీ మెట్రో విస్తరణ రీజినల్ రింగ్ రోడ్ ప్రస్తావనే లేకపోయినా రాష్ట్ర నుండి ఎన్నికైన ఎంపీల మౌనం వెనకాల అనేక అనుమానాలు తావిస్తున్నాయి ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కు 2014లో ఇచ్చిన హామీ ఇప్పటికీ బీజేపీ ప్రభుత్వం నెరవేర్చడం లేదు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అది ప్రకటనలకే పరిమితం అయింది జడ్చర్ల ఓయ కొల్లాపూర్ నంద్యాల్ గద్వాల్ డోర్నకల్ రైల్వే లైన్ల ఊసే లేకపోవడం జిల్లా ప్రజలను మరోసారి మోసం చేయడమే అవుతుంది ఒకపక్క హైదరాబాదు నగరం దేశానికే తలమానికంగా మారి అనేక అంతర్జాతీయ కంపెనీలకు ఆకర్షిస్తుంటే అట్లాంటి అంతర్జాతీయ నగరానికి ఈ బడ్జెట్ లో పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఫయాజ్ అన్న ఎంత జరుగుతున్న బిజెపికి చెందిన ఎనిమిది ఎంపీలు కాంగ్రెస్కు చెందిన ఎంపీలు కూడా సరైన రీతులో స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికైనా రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులందరూ రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించిన విషయాన్ని గుర్తించి తెలంగాణకు రావాల్సిన హక్కుల గురించి సభలో పోరాడాలని ఆయన సూచించారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ పట్ల సూక్తున్న ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ మండల నాయకులు జి రామకృష్ణ జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

### - సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపొందే అభ్యర్థుల ఎంపిక
### -జిల్లా నేతల కమిటీ ప్రకటన

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సోమవారం కార్పొరేటర్ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా నేతల కమిటీ ఈ జాబితాను అధికారికంగా ప్రకటించింది. డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తదితర సీనియర్ నాయకులతో కూడిన కమిటీ పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదరం రాజనర్సింహ ఆమోదం మేరకు ఈ తొలి జాబితాను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. సర్వే రిపోర్టులు, స్థానిక పరిస్థితులు, గెలుపు అవకాశాలను దృష్టిలో ఉంచుకుని గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మిగిలిన డివిజన్ల అభ్యర్థుల పేర్లను త్వరలోనే ప్రకటించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాతో స్థానిక రాజకీయాల్లో చురుకుదనం పెరిగింది.



# 40 ఏళ్ల నిరీక్షణ...

## శ్రీశైలం నిర్వాసితుల న్యాయ పోరాటానికి మరో అడుగు



**చిన్నంబావి, జనవరి 2 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితులు ఉద్యోగాలు రాక నేటికీ 40 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించినప్పటికీ, తమకు వాగ్దానం చేసిన రాజకీయ నాయకులు శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగ హక్కులు, ఇంకా పూర్తిస్థాయిలో అమలుకాలేదు అన్న బాధ ప్రతి నిర్వాసితుని మనసులో నాటుకుపోయింది. ఈ నేపథ్యంలో కొల్లాపూర్ వనపర్తి అల్లంపూర్ మూడు తాలూకాల శ్రీశైలం నిర్వాసితుల సమావేశం చిన్నంబావి మండల కేంద్రంలో సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో నిర్వాసితుల సమస్యలు, 40 ఏళ్ల నిరీక్షణ, ప్రభుత్వాల మార్పు జరిగినా మారని బాధలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామం నుంచి తీర్మానం పోరాటానికి పునాది ప్రతి నిర్వాసిత గ్రామం నుంచి నూతన సర్పంచ్ ద్వారా తీర్మాన పత్రం తప్పనిసరిగా తీసుకోవాలి అని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఆయా గ్రామాల్లో ఎంతమంది నిర్వాసితులు ఉన్నారన్న పూర్తి వివరాలతో తీర్మానాలు సిద్ధం చేసి, వాటిని రాష్ట్ర మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి మరియు సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేయాలని నిర్ణయించారు. శ్రీశైలం నిర్వాసితుల ఐక్యత పోరాటంతోనే న్యాయం సాధ్యం త్వరలోనే మంత్రిని, ఎంపీని కలిసి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను నేరుగా వివరించాలన్న నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాల నిర్వాసితులు అందరూ ఒకే వేదికపైకి వచ్చి, పెద్ద ఎత్తున మంత్రులు, ఎంపీలను కలిసి తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించాలన్న సంకల్పం వ్యక్తమైంది. మంత్రి గారి సందేశం లేదా ప్రత్యేక సమావేశం జరిగితే, 40 ఏళ్లుగా నిరీక్షిస్తున్న నిర్వాసితులకు అది కొత్త ఆశ, న్యాయానికి దారి చూపే మైలురాయిగా మారుతుందని నిర్వాసితులు అభిప్రాయపడ్డారు. త్యాగానికి గౌరవం నిర్వాసితులకు న్యాయంశ్రీశైలం నిర్వాసితులు దేశం కోసం త్యాగం చేశారు...కానీ న్యాయం కోసం ఇంతకాలం వేచి ఉండాల్సి రావడం బాధాకరం. ఇప్పుడు ఈ ఐక్య ఉద్యమం ద్వారాత్యాగానికి గౌరవం, నిర్వాసితులకు న్యాయం లభించాలన్నదే అందరి ఆకాంక్ష ఈ సమావేశానికి మూడు తాలూకాల నుంచి అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని, ఐక్యతతో ముందుకు సాగాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో నిర్వాసితుల కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

## కాంగ్రెస్ హయాంలోనే పట్టణాభివృద్ధి

## స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి) :**

కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని విజయేందర్ నివాసంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పట్టణాలు అభివృద్ధి పథంలో రాణిస్తున్నాయన్నారు. కల్వకుర్తి పట్టణంలో 70 కోట్లతో , ఆమనగల్ పట్టణంలో 68 కోట్లు తో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలో మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులలో 20 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా శ్రీనివాస్ గౌడ్ లను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 1వ వార్డు వడ్డే శివ, 2వ వార్డు ప్రియాంక రంజిత్, 4వ వార్డు, ఉమ్లి హనుమ నాయక్, 5వ వార్డు కర్ణాకర్ రెడ్డి, 6వ వార్డు రేణుక రాజశేఖర్, 7వ వార్డు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,8వ వార్డు పద్మ,10వ వార్డు షేక్ ఏజాస్, 12వ వార్డు మిర్యాల ప్రభావతి, 13వ వార్డు బృంగి ఆనంద్ కుమార్, 14వ వార్డు కొలుకుల హైమావతి శ్రీనివాసులు, 15వ వార్డు అస్మిత చంద్రకాంత్ రెడ్డి, 16వ వార్డు లలితా వెంకట్ రెడ్డి, 17వ వార్డు షాన్ వాజ్ ఖాన్, 18 వ వార్డు రజియా బేగం మక్బూల్, 19వ వార్డు సోఫీ మహమూద్, 20వ వార్డు చిమ్ముల లలితా శ్రీకాంత్ రెడ్డి, 21వ వార్డు మబ్బు రామరాజు, 22వ వార్డు రాజేష్ కుమార్ లకు భీ ఫామ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, మాజీ సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడ్, రమాకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విలేజ్ అండ్ వాటర్ శానిటేషన్ కమిటీ చైర్మన్గా సర్పంచ్ కృష్ణారెడ్డి ఎన్నిక

**కల్వకుర్తి, ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామపంచాయతీ లో విలేజ్ అండ్ వాటర్ శానిటేషన్ కమిటీ చైర్మన్గా గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్గా గ్రామ సర్పంచిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, సికిందర్, యాదయ్య, రాజశేఖర్, బాలరాజు, జంగమయ్య, జంగయ్య గౌడ్, హెల్త్ డిపార్ట్మెంట్, మహిళా సంఘాలు, సిబ్బంది ఉన్నారు.



## గడ్డివామిని తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల గ్రామ పరిధిలో ఉన్న గాంధీ బొమ్మ సెంటర్ ఎస్సీ కాలనీ కి సంబంధించిన నివాసి బత్తిని నరసింహ గడ్డివామి ఈ మధ్యకాలంలో మూగజీవాలకు గడ్డివామిని కప్పుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి 8 గంటల టైం లో గడ్డి వామి మంటలు ఆకాశానికి ఎగిసిపడుతున్న మంటలను గ్రామస్తులు చూడగా గడ్డివాని తగలబడి పోతున్న మంటలను చూసి అల్లాడిపోతున్న రైతు బత్తిని నరసింహ బాధితుడు. మా ప్రజలు మంటలను చూసి అగ్నిమాపాక ఫైర్ స్టేషన్ కేంద్రానికి సమాచారం అందించారు. అనంతరం పూర్తి వివరాలు తదుపరి కథనం వార్తలో.



# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్.

**కొల్లాపూర్ ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశకు గురిచేశాయి. దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యను నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి నిర్లక్ష్యం చేసింది. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్ ను బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ మొత్తం సుమారు ?53.5 లక్షల కోట్లు కాగా, విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం ?1.39 లక్షల కోట్లు మాత్రమే, అంటే మొత్తం బడ్జెట్లో సుమారు 2.6% మాత్రమే ఇది ప్రపంచంలో అత్యధికంగా ఉన్న యువత విద్యార్థులు గల దేశానికి పూర్తిగా సరిపోని బాధ్యతారాహిత్యపు కేటాయింపులు ఇవి

కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం విద్యారంగాన్ని నిర్లక్ష్యాన్ని గురి చేయడమే స్వయంగా కేంద్ర ప్రభుత్వమే తీసుకొచ్చిన విద్యార్థి వ్యతిరేక జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి 2020) ప్రకారం విద్యపై జిడిపిలో కనీసం 6% ఖర్చు చేస్తామని చెప్పారు. వారు చెప్పిన దాని ప్రకారం అయినా నిధుల కేటాయింపు లేదు అంటే విధాన ప్రకటనలు ఒకవైపు, నిధుల కేటాయింపులు మరోలా ఉండడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ విద్య, లక్షల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకాలు స్కాలర్షిప్‌లు వంటి మౌలిక అవసరాలపై తగిన నిధులు కేటాయించలేదు. ఐఐటి, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజులను నియంత్రించలేదు స్కాలర్షిప్లు పెంచలేదు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు తీసుకొచ్చి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని పెంచుతున్నారు. దీనివల్ల పేద, దళిత, ఆదివాసి, వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారు

ఏఐ, స్కిల్ డెవలప్‌మెంట్, కంటెంట్ క్రియేషన్ వంటి మార్కెట్ ఆధారిత రంగాలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల విద్యలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

ాజ, ాు, ాదీజ, మైనారిటీ మరియు పేద విద్యార్థుల కోసం ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను పెంచకపోగా కోతల విధిస్తున్నారు. ఇది సామాజిక న్యాయంపై నేరుగా దాడి చేయడమే. ఉన్నత విద్యలో ఫీజుల నియంత్రణపై ఎలాంటి హామీ లేకపోవడం విద్యను హక్కుగా కాకుండా సరుకుగా మార్చే ప్రయత్నాన్ని దూకుడుగా ముందుకు తీసుకొస్తుంది.

విద్య అనేది కార్పొరేట్ అవసరాలకు మాత్రమే సేవ చేసే సాధనం కాదు. అది సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మూలాధారం. కానీ ఈ బడ్జెట్ ఆ దిశగా కాకుండా విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు దారితీసే విధంగా ఉంది.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన సైనిక్, నవోదయ స్కూల్స్, ఐఐఎం, ఐఐటి, సెంట్రల్ యూనివర్సిటీల ఏర్పాటుపై కనీస ప్రకటన లేకపోవడం తెలంగాణ విద్యార్థి లోకాన్ని మోసం చేయడమే. ఈ కింది ప్రతిపాదనలకు ఆధారంగా బడ్జెట్ ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. 1.విద్యారంగానికి వెంటనే +ఇూలో కనీసం 6% నిధులు కేటాయించాలి.

2.ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయ నియామకాలు, మౌలిక వసతుల కల్పనకు సరిపడ నిధులు కేటాయించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలల్లో ఖాళీగా ఉన్న లక్షలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.

3.ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ,మైనారిటీ స్కాలర్‌షిప్‌లను పెంచి, సమయానికి విడుదల చేయాలి.

4.ఉన్నత విద్యలో ఫీజుల పెంపును నియంత్రించాలి. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కాషాయీకరణ విధానాలను ఉపసంహరించాలి.

5.విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విద్యాసంస్థలను నెలకొల్పడానికి కావలసినంత నిధులు కేటాయించాలి.

వీటి సాధన కోసం, నరేంద్ర మోడీ ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాలని మేము పిలుపునిస్తున్నాము.